# అట్టహాసంగా సాయి నెల్లూరు రుచులు హొటల్ ప్రారంభం



**నెల్లూరు,మర్చి 16,(నవభూమి)::**నెల్లూరు నగరం విజయ మాల్ గేట్ దగ్గర నూతన సాయి నెల్లూరు రుచులు హొటల్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్ట అంజిరెడ్డి,శ్రీనివాసులు నాయుడులు పాల్గొని.. సాయి నెల్లూరు రుచులు హొటల్ అధినేతలు ప్రసాద్ నాయుడు,చెముకుల శివకుమార్, అయోధ్య హొటల్ అధినేత రమణయ్య, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా సాయి నెల్లూరు రుచులు హొటల్ ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సాయి రుచులు హొటల్ అధినేత ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని విజయ మాల్ గేట్ సెంటర్ దగ్గర నూతన సాయి నెల్లూరు రుచులు హొటల్ కి ప్రారంభించామన్నారు.మధ్యతరగతి ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా అన్ లిమిటెడ్ బిరియాని,భోజనం,చికెన్/ చేపతో భోజనం,భోజనం పార్సిల్ ఆహార పదార్థాలు కూడా సరసమైన ధరలకే అందిస్తున్నామన్నారు.మరి ముఖ్యంగా ఉదయం సమయంలో పాయ దోశ, చికెన్ బిరియాని అందుబాటులో ఉంటుందన్నారు. మధ్యతరగతి ప్రజలందరికీ సరసమైన ధరలకే ఆహార పదార్థాలు అందించాలని ఉద్దేశంతో సాయి నెల్లూరు హొటల్ ని ప్రారంభించడం జరిగిందన్నారు.నగర ప్రజలందరూ సాయి నెల్లూరు రుచులు హొటల్ ని సందర్శించి ఆదరించాలని కోరారు.

# రాజకీయచరిత్రలో సీఎం అరుదైన రికార్డు

- చంద్రన్న రాజకీయ జీవితం అందరికీ ఆదర్శం
- కఠోర శ్రమ క్రమశిక్షణ ఆయుధం
- నిరంతర కృషివలుడు చంద్రబాబు
- కార్యకర్తలే బలమే శ్రీరామరక్ష
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**నవభూమి - బాపట్ల :**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆశీస్సులతో అరుదైన గౌరవం దక్కించుకున్నారని ఆయన రాజకీయ ప్రయాణం...అందరికీ ఆదర్శనీయమని,అభివృద్ధి.. సంక్షేమం.. కఠోర శ్రమ, సామాజిక న్యాయానికి చంద్రబాబు ప్రతీకని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సీఎం చంద్రబాబుకు కార్యకర్తలే బలమే శ్రీరామరక్ష అన్నారు.సీఎం చంద్రబాబు శాసనసభలో తొలి ప్రమాణస్వీకారానికి నేటితో 47 ఏళ్లు పూర్తి చేసుకున్నారని ఆయన రాజకీయ జీవితం అందరికీ ఆదర్శమన్నారు.శాసనసభ్యునిగా 15 మార్చి 1978న మొదటిసారిగా ఎమ్మెల్యేగా చంద్రబాబు శాసనసభలో ప్రమాణస్వీకారం చేశారన్నారు. నేటితో 47 ఏళ్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యేగా 41 ఏళ్లు, సీయంగా 15 ఏళ్లు పూర్తిచేసుకుని ఏపీ చరిత్రలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్న ప్రథమస్థానంలో చంద్రబాబు ఉన్నారన్నారు. అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయం చేయడంలో బహుముఖ ప్రజ్ఞ చూపడం వల్లనే ఇంత సుదీర్ఘకాలం చంద్రబాబును ప్రజలు ఆదరించారని పేర్కొన్నారు. విజన్ 2020 నిజమై లక్షలాది ఉద్యోగాలు కల్పించిందని, సంపద సృష్టించిందని. నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047తో పౌరుల తలసరి ఆదాయం 35 లక్షలకు పెంచేందుకు అహరహం కృషి జరుగుతున్నదన్నారు.చారిత్రక విజయాలు... చంద్రబాబు సొంతం సైబరాబాద్, ప్రజా రాజధాని అమరావతి, పోలవరం సృష్టికర్త.. అభివృద్ధి ప్రధాతః ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల యువత 30 లక్షల మందికి సైబరాబాద్ ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. ఐటీ విప్లవం తెచ్చి తెలుగుబిడ్డల్ని 100కు పైగా దేశాలలో పెద్ద ఉద్యోగస్తుల్ని చేశారు.విద్యుత్ వెలుగులు నింపిన నేత రాష్ట్రంలో 18 మంది సీయంలు స్థాపించిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం సుమారు 5 వేల మెగావాట్లు - చంద్రన్న ఒక్కరే 15 వేల మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు స్థాపించారు. ఇవే లేకపోతే కరెంటు కోతలు వుండేవి. పారిశ్రామిక ప్రగతి వుండేది కాదు. వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఉండేది కాదు. బీసీ వృత్తులు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఉండేది కాదు. ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ ఉండేది కాదు.రహదారుల నిర్మాణం: సమైక్య రాష్ట్రంలో 51 వేల కి.మీ., నవ్యాంధ్రలో ఇప్పటికి 35 వేల కి.మీ. రోడ్లు నిర్మించారు. నెల్లూరు- చెన్నై జాతీయ రహదారి నిర్మాణానికి బీజం వేసి నేటి జాతీయ రహదారుల నిర్మాణాలకు ప్రేరణ ఇచ్చారు పోలవరం.. పట్టిసీమ.. బనకచర్ల., నదుల అనుసంధానకర్త :ఎన్టీఆర్ తెలుగుగంగ ద్వారా కృష్ణా-పెన్నా అనుసంధానం చేశారు.చంద్రన్న పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా అనుసంధానం చేశారు. అలాగే పురుషోత్తమపట్నం ద్వారా వంశధార, నాగావళి అనుసంధానానికి కృషి జరుగుతున్నది.పెట్టుబడుల ఆకర్షణ.. ఉద్యోగ కల్పన:సైబరాబాద్ 30 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించారు.2014-19 మధ్య రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి 5.13 లక్షల ఉద్యోగాలు కల్పించారు.1.80 లక్షల ఉపాధ్యాయ నియామకాలు చేశారు నేడు 16,347 ఉద్యోగాలతో డీయస్సీ నేడు రూ.6.5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 4 లక్షల ఉద్యోగ కల్పనకు కృషి జరుగుతున్నది.సంక్షేమ సారధి చంద్రన్న....జగన్, ఆయన తండ్రి కలిపి పించన్లకు ఇచ్చింది రూ.1,125 కాగా, చంద్రబాబు ఒక్కరే రూ.2,775 పెంచి ఇచ్చారు. ఐదేళ్లలో రూ.1.60 లక్షల కోట్లు పింఛన్ల ద్వారా ఇస్తున్న పేదల పెన్నిధి చంద్రన్న.జగన్ పదిచ్చి వంద కొట్టేసే మోసకారి సంక్షేమ పథకాలు పెట్టారు. పేదలు సొంత కాళ్ళపై నిలబెట్టే విదేశీ విద్య, ఇన్నోవా కార్లు, ఆదరణ పథకాలు రద్దు చేశారు.సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారు.చంద్రబాబు పేదల్ని సొంత కాళ్ళపై నిలబెట్టే సంక్షేమ పథకాలిచ్చాడు. ఆదరణ పరికరాల ద్వారా బీసీల్ని సొంత కాళ్లపై నిలబెట్టారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో ఇన్నోవా కార్లిచ్చి డ్రైవర్లని ఓనర్లు చేశారు.అంబేద్కర్ విదేశీ విద్య, సివిల్స్ కోచింగ్ పెట్టారు.భూమి కొనుగోలు పథకమిచ్చారు.వ్యాపార, పారిశ్రామిక రాయితీలు భారీగా ఇచ్చి సొంత కాళ్లపై నిలబెట్టిన నిజమైన సంక్షేమ సారధి చంద్రన్న 12 లక్షల నాణ్యమైన ఇళ్లు నిర్మించి పేదలకు ఇచ్చారు చంద్రన్న.సామాజిక న్యాయానికి మారు పేరు చంద్రన్న మహిళా సాధికారత : విద్య, ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 33% రిజర్వేషన్ కల్పన.డ్వాక్రా వ్యవస్థను దేశంలోనే మొదటిస్థానంలో నిలిపారు. నేడు రూ.60 వేల కోట్లు బ్యాంకు రుణాలు తీసుకునే స్థాయికి కోటిమంది డ్వాక్రా మహిళలు ఎదిగారు.దీపం-1 ద్వారా నాడు 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు... దీపం-2 ద్వారా 93 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు.పాడి పరిశ్రమలో, ఐటీ ఉద్యోగులుగా అధిక శాతం మహిళలు ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్నారంటే అది చంద్రన్న సంకల్పమే.జగన్ ఏజెన్సీలో గంజాయి పెంచగా... చంద్రన్న కాఫీ తోటలు పెంచారు. అరకు కాఫీని ప్రపంచవ్యాప్తం చేశారు.ఆపద్బాంధవుడు చంద్రన్న వరదలు, ప్రకృతి విపత్తుల్లో చిక్కుకున్న బాధితుల పాలిట ఆపద్బాంధవుడు.హుదుద్ అతలాకుతలమైన విశాఖను వాయువేగంతో పునర్నిర్మించారు.కోనసీమ సైక్లోన్, తిత్లి సైక్లోన్తో శ్రీకాకుళం, తుంగభద్ర వరదలకు, కర్నూలు, విజయవాడ వరదలు, ఉక్రెయిన్ యుద్ధంతో చిక్కుకున్న విద్యార్థులు, చార్ దామ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని ఆదుకోవడంలో ఆయనకు అయనే సాటి.స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించి వికేంద్రీకరణ పంచాయితీలు, మున్సిపాలిటీలకు కేంద్ర విడుదల చేసిన 15 వేల కోట్లు జగన్ దారి మళ్లించి నిజమైన వికేంద్రీకరణకు గండికొట్టారు.పంచాయితీలు, మున్సిపాలిటీలకు కేంద్ర ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులు రూ.27 వేల కోట్లు దారి మళ్లించకుండా చంద్రబాబు ప్రభుత్వం స్థానిక సంస్థలకు విడుదల చేసి నిజమైన వికేంద్రీకరణకు పట్టం కట్టారు.చంద్రబాబు 29 అంశాలలో పంచాయితీలకు అధికారాన్ని బదలాయించారు. లోకేష్ 32 వేల కి.మీ. రోడ్లు వేశారు.రాయలసీమ, ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు అత్యధిక భాగం చంద్రన్న పాలనలో నిర్మించినవే.ఉద్యోగ కార్మిక సంక్షేమం :చంద్రబాబు ఉద్యోగులు, పెన్షనర్లకు 43 శాతం ఫిట్మెంట్ పీఆర్సీ ఇవ్వగా, దీన్ని జగన్ 27 శాతానికి కోతకోశారు.ఒక కోటి 30 లక్షల మంది అసంఘిటత కార్మికులకు చంద్రన్న బీమా ఇచ్చారు.జగన్ అన్న క్యాంటీన్లు రద్దు చేయగా, చంద్రబాబుగారు తిరిగి 204 అన్న క్యాంటీన్లు పెట్టారు.ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవలు: 19 లక్షల మందికి ఉచిత వైద్యం అందించారు.83 వేల యూనిట్ల రక్తాన్ని అందించారు.విపత్తుల్లో 20 లక్షల మందికి సాయం చేశారు.వేలాది మందికి విద్యాదానం చేశారు.చట్టబద్ధ పాలన చేస్తూ ల్యాండ్, శాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, గంజా, డ్రగ్స్, రేషన్ బియ్యం మాఫియాలపై చర్యలు తీసుకుంటూ చంద్రబాబుగారు ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నారు.

## చర్చి అభివృద్ధికి మేదినరావుపాలెం సర్పంచ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం



**దెందులూరు మార్చి 16 నవభూమి** ఏ మతమైనా అందరికీ మంచి మాత్రమే చేయాలని సేవాగుణం దయాగుణం దానగుణం కలిగి జీవితాన్ని సక్రమమైన మంచి మార్గంలో జీవనం కొనసాగించాలని దెందులూరు మండలం మేదిన రావుపాలెం గ్రామ సర్పంచ్ మానుబోలు వెంకట దుర్గా కుమారి రాజు అన్నారు.ఆదివారం దెందు లూరు మండలం మేదినరావుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొవ్వలివారిగూడెంలో చర్చి అభివృద్ధికి చర్చిపాస్టర్ కుబి10వేలబి రూపాయలు విరాళంగా ఇచ్చిన మేదినరావు గ్రామ సర్పంచ్ వెంకట దుర్గ కుమారి రాజు ఈ సందర్భంగా చర్చి అభివృద్ధికి సహకరించిన సర్పంచ్ దంపతులను పాస్టర్ తో పాటు సంఘస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## నాటుసారా నిర్మూలనపై అవగాహన సదస్సు




**మాడుగుల మార్చి 16 నవభూమి :** మండలం లోని కింతలి , ఎల్.పొన్నవోలు , వీరవల్లి అగ్రహారం గ్రామాల్లో శనివారం నవోదయ 2.0 కార్యక్రమాన్ని మాడుగుల ఎక్సైజ్ పోలీసులు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా నాటు సారా నిర్మూలనకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైనా నాటు సారా అమ్మిన , తయారుచేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రోహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాటు సారా నిర్మూలించడానికి టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి ఫిర్యాదు చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రభాత సేవలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబం

**కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న దగ్గుపాటి**

**స్వామి వారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష**

**సీఎం చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్న ఎమ్మెల్యే**




**అనంతపురం మార్చి 16 నవభూమి** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో సుప్రభాత సేవలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారుజామున స్వామి వారి దర్శనానికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె దగ్గుపాటి అశ్రిత, కుమారుడు దగ్గుపాటి మణిహాస్ లు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో చాలా సేపు కుటుంబసభ్యులతో కలిసి ఉన్నారు. స్వామి వారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని దగ్గుపాటి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్టు తెలిపారు. ఐదేళ్ల తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## 17న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**


**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



**అనంతపురం, మార్చి 16 నవభూమి** ఈనెల 17వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆరోగ్యాన్ని కబళిస్తున్న ప్లాస్టిక్ భూతం

- ప్లాస్టిక్ వ్యర్థాలతో పెను ప్రమాదంలో పర్యావరణం
- రోడ్లపై విసిరిన పాలిథిన్ కవర్లు తిని మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించకపోతే భావితరాల వారి ఆరోగ్యం ప్రశ్నార్థకమే
- కొల్లేరు ఆడపడుచు ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి



**దెందులూరు మార్చి 16 నవభూమి** ప్రజావగాహన పెంపుతోనే ప్లాస్టిక్ నియంత్రనపై మెరుగైన ఫలితాలు వస్తాయని మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రధాని మోదీ , చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల పిలుపునందుకొని పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు పైడి చింతపాడు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు. ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగరమాదేవి అన్నారు.సచివాలయం సిబ్బంది, కూటమి నేతలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని మంగ రమాదేవి పిలుపునిచ్చారు.మనిషి జీవితంలోకి పెను భూతంలా దూసుకొచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంతో పాటూ ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని ఉమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. కంటికి కనిపించని సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మనిషి ఆరోగ్యాన్ని కబళిస్తున్నాయని ఆవేదన చెందారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మన. కొల్లేరు గ్రామాలన్నిటిని ప్లాస్టిక్ భూతం నుంచి విముక్తి చేద్దాం అంటూ సచివాలయం సిబ్బందితో పాటూ కూటమి నేతలతో కలిసి ఉమా దేవి ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ నియంత్రణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రజల్లోనూ , వ్యాపారస్థుల్లోనూ ప్లాస్టిక్ వినియోగ దుష్పరిణామాలపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ముంగర ఉమాదేవి మాట్లాడుతూ హొటళ్ళలో వేడి వేడి పదార్థాలను ప్లేటు కవరుపై వేసి అందిస్తుంటారని దీంతో కడుపులోకి సూక్ష్మ ప్లాస్టిక్ లు చేరి కణాలను దెబ్బతీయటమే కాక క్యాన్సర్ కి కూడా కారణమవుతున్నాయన్నారు. తిను బండారాలు మొదలుకొని కూరగాయలు , నిత్యావసర సరుకులు వంటి ప్రతీ చిన్న దానికి ప్లాస్టిక్ కవర్లు వాడటంతో ఎక్కడికక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. విపరీతమైన ప్లాస్టిక్ వినియోగంతో గాలి , నీరు , నేల సైతం విషతుల్యమవుతున్నాయన్నారు. రోడ్లపై ఇష్టానురీతిలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు విసిరేస్తున్నారని వాటిని తిని ఆవుల్లాంటి మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన చెందారు. ఇదే స్థాయిలో ఇబ్బడి ముబ్బడిగా ప్లాస్టిక్ వాడితే బావితరాల వారి ఆరోగ్యం ప్రమాదంలో పడినట్లేనన్నారు. ప్లాస్టిక్ మహమ్మారిని కట్టడి చేయటంలో విఫలమైతే మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని ఎవరికి వారుగా తగ్గించుకోవాలని సూచించారు. సంభంధిత వ్యర్థాల సద్వినియోగంపై అందరూ శ్రద్ధ పెట్టాలని కోరారు. ప్రజావగాహన పెంపుతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఉమాదేవి కోరారు. తొలుత కొల్లేరు రోడ్లలో వ్యర్థాలను తొలగించే లా పనులు చేయించారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన భాజపా నాయకులు ఉమాదేవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్‌రంగంలోఉన్న ఖాళీలను వెంటనే భర్తీచేయండి

- నెల్లూరు జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం 4వ సర్వసభ్య సమావేశం
- ఏఐబిఈఏ జాతీయ కార్యదర్శి ఎస్ రాంబాబు డిమాండ్
- బ్యాంకింగ్ రంగ సమస్యలను పరిష్కరించండి




**నెల్లూరు,మర్చి 16,(నవభూమి)::**బ్యాంకులలో అనేక ఖాళీలు ఉన్నప్పటికీ భర్తీ చేయడం లేదని.. బ్యాంకుల్లో తక్కువ సిబ్బంది ఉండటం వల్ల వారి మీద భారం పెరుగుతుందని.. దానివల్ల ప్రజలకు సరైన సేవలు అందించలేకపోతున్నారని.. బ్యాంకులలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అఖిలభారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బిఎస్ రాంబాబు డిమాండ్ చేశారు.దా నెల్లూరు జిల్లా బ్యాంక్ ఎంప్లాయిస్ కో ఆర్గనైజేషన్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని రోటరీ క్లబ్ హాల్లో నెల్లూరు జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం 4వ సర్వ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బిఎస్ రాంబాబు, అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి ఉదయ్ కుమార్,ఆంధ్ర, తెలంగాణ బ్యాంక్ ఉద్యోగుల సమైక్య ఉపాధ్యక్షులు రమణ ప్రసాద్ లు పాల్గొని.. జ్యోతి ప్రజ్వలన చేసి 4వ సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అఖిలభారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బిఎస్ రాంబాబు మాట్లాడుతూ ఐదు రోజుల బ్యాంకు రంగంలో పని దినాలను వెంటనే అమలు చేయాలని ఇండియా బ్యాంక్ అసోసియేషన్ కి యూనిటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ మధ్య ఒప్పందం జరిగి సంవత్సరం అయినప్పటికీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐదు రోజుల పని దినాన్ని అమలు చేయడానికి ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదన్నారు.ఐదు రోజులపాటు పని దినాలను అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామన్నారు.అంతేకాకుండా పెన్షన్ అప్ డేషన్,కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,బ్యాంకు రంగాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మార్చి 24,25 తేదీలలో అన్ని బ్యాంకులలో సమ్మె నిర్వహిస్తామని.. ఈ సమ్మెలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు పాల్గొని.. సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, ఏఐటీయూసీ నెల్లూరు జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్,వివిధ సంఘ నాయకులు,పలు బ్యాంకుల ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల బస్ స్టేషన్ రహదారికి యువత స్వచ్ఛంద జంగిల్ క్లియరెన్స్



**మాడుగుల మార్చి 16 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ పునః ప్రారంభానికి యువత తమ సొంత నిధులు చందాలుగా వేసుకొని జంగిల్ క్లియరెన్స్ పనులు శనివారం చేపట్టారు.ఆర్టీసీ బస్ స్టేషన్ పునః ప్రారంభానికి వేయాల్సిన నలభై అడుగుల గ్రావెల్ రోడ్డు నిర్మాణ సర్వే కోసం , రెవెన్యూ సిబ్బంది సర్వే కోసం తహసీల్దార్ జంగిల్ క్లియరెన్స్ చేయాలని అన్నారు.అందుచేతనే యువత తమ సొంత నిధులతో శనివారం జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభంలో పాల్గొన్న సర్పంచ్ చిన్నవ రాజు

**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పెద్దూరు కాలవ గట్టు మన్నే సుబ్బారావు ఇంటి దగ్గర నుండి రేచర్ల పేట వరకు గ్రామపంచాయతీ 15 ఇన్ ఫైనాన్స్ నిధులలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మరియు సర్పంచుల సమైక్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు. నీటి సంఘం అధ్యక్షులు మోటూరి రవిశంకర్ , జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కంవెంకటకృష్ణ, సిహెచ్ సూర్య మోహన్ , జనసేన నాయకులు నాగులపల్లి రాజు , నీటి సంఘం డైరెక్టర్ బిక్కిన ఏసు,వార్డ్ మెంబర్స్ ప్రసాద్, కనుక లక్ష్మీ వీర దుర్గారావు, కూటమి నాయకులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
సోమవారం
17 మార్చి 2025



# పొట్టి శ్రీరాములు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

**బాపట్ల – నవభూమి :** పొట్టి శ్రీరాములు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ పూలమాలలు వేసి,పుష్పాలు సమర్పించి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి,ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు.స్వాతంత్రోద్యమంలో పాల్గొని,పలుమార్లు జైలుకు వెళ్ళిన గాంధేయవాది అని వ్యాఖ్యానించారు.మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింసకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు.మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి తమిళనాడు రాష్ట్రంలో ఉన్న తెలుగు వారు పడుతున్న కష్టాలకు చలించి,ఆంధ్రులు పడే ఇబ్బందులకు పరిష్కారం భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి,ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు.పొట్టి శ్రీరాములు మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిరదని తెలిపారు.ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టుకోవాలన్నారు.నేటి యువత పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు.ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అహర్నిశలు పట్టు విడవకుండా కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఎస్.బి సి.ఐ నారాయణ,ఆర్ఎస్ఐ సుధాకర్,ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో శివుడి విగ్రహం ఆవిష్కరణ

### ఉండ్రాజవరం స్మశాన వాటికలో శివుడి విగ్రహం ఏర్పాటు





**దెందులూరు, మార్చి 16 నవభూమి** మండలంలోని పోతునూరు పంచాయతీ ఉండ్రాజవరం గ్రామంలో ఉన్న హిందూ స్మశాన వాటికలో గ్రామానికి చెందిన దాత. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సున్నా వెంకట్రావు, శ్రీమతి భూలక్ష్మి దంపతుల మనవడు లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం శివుడి విగ్రహం ప్రతిస్తంభన చేశారు. గ్రామమంతా కలిసికట్టుగా శివుని విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి ఊరేగిస్తూ అభిషేకాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉండ్రాజవరం స్మశాన వాటికలో శివుని విగ్రహాన్ని సున్నా వెంకటరావు. శ్రీమతి భూలక్ష్మి దంపతులు. సున్నా సున్నాపు నాగయ్య .సున్నా సత్యనారాయణ. సున్నా ఆంజనేయులు.మరియు సున్నా బ్రదర్స్ తో పాటు గ్రామస్తుల తో కలిసి శివ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సున్నా నరేష్. ఉండ్రాజవరం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పోతునూరులో సిరి పౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ . సురక్షిత మినరల్ తాగునీరు చలివేంద్రం



**దెందులూరు మార్చి 16 నవభూమి** తాను జన్మించిన జన్మభూమికి తన గ్రామానికి ఎంతోకొంత సేవా సహాయం చేయాలని దేశంతో అమెరికాలో ఉంటున్న పోతునూరు గ్రామానికి చెందిన ఎన్నారై కోడే సత్యనారాయణ చిన్న పోతునూరు గ్రామంలో గ్రామ సచివాలయం సమీపంలో సురక్షితమైన మినరల్ త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతోపాటు ఎండలు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు వాహందారులు ప్రయాణికుల సౌకర్యార్థం మజ్జిగ వేంద్రాన్ని ఏర్పాటు చేశారు దీంతోపాటు ప్రతిరోజు ఉదయం నిమ్మకాయ రస్న నీరు వడదెబ్బ తగలకుండా సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రంలో వాహందారులకు పాదచారులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోడే ఈశ్వరరావు మజ్జిగ వేంద్ర పర్యవేక్షణ బాధ్యతను తీసుకొని ఉదయం నుండి రాత్రి వరకు త్రాగనీరు మజ్జిగ రస్న నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు

## 10 వ తరగతి విద్యార్థులకు..విజయీభవ

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు, మార్చి16 (నవభూమి)** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరికీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో విద్యార్థులంతా అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అందరూ చక్కగా పరీక్షలు రాయాలని, ఏడాది పాటు కఠోర శ్రమతో చదివారని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఇలాంటి ఒత్తిడి లేకుండా ఆందోళనకు గురికావద్దన్నారు. ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇదే అన్నారు . ప్రశాంతంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు పునాదిని అన్నారు. ఎవరు కూడా ఇలాంటి ఆందోళన చెందకుండా ఒత్తిడి గురు కాకుండా ప్రశాంతంగా మనసును కేంద్రీకరించి స్పష్టంగా పరీక్ష రాయాలన్నారు. విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## 18వ తేదిన సామాజిక తనిఖీపై బహిరంగ సభ



**పెద్దకడబూరు మార్చి 16 (నవభూమి)** పెద్దకడబూరు మండలంలోనూ అలాగే మండల పరిధిలో ఉన్నటువంటి ఆయా గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ ద్వారా జరిగిన పనులపై 28/2/2025 నుండి 17/3/2025 వరకు సామాజిక తనిఖీ జరుగుతుంది అనీ ఎంపీడీవో నాగరాజు స్వామి ఆదివారం పత్రికా విలేకరులకు తెలిపారు.ఇందులో భాగంగా ఉపాధి హామీ,పంచాయతీ రాజ్,హౌసింగ్,ఆర్ డబ్ల్యూఎస్ పనులపై గుర్తించిన అవినీతి,అక్రమాలపై ఈ నెల 18న స్తానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బహిరంగ సభ ఉంటుందన్నారు.కావున ప్రజాప్రతినిధులు,అధికారులు మండల ప్రజలు అలాగే ఆయా గ్రామాల ప్రజలు తప్పక హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘననివాళులు

- ప్రతి ఒక్కరూ శ్రీ పొట్టి శ్రీరాములు బాటలో నడవాలి
- జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్





**అనంతపురం, మార్చి 16 : నవభూమి** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. పొట్టి శ్రీరాములు కృషి తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావడం, కర్నూలు రాజధానిగా పెట్టడం, ఆయన పేరున శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాని ఏర్పాటు చేయడం, విద్యాసంస్థలు, రోడ్లు, భవనాలు, వీధులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి జిల్లాలోనూ పొట్టి శ్రీరాములు విగ్రహం ఉంటూ తెలుగు రాష్ట్రం ఆయన చేసినటువంటి కృషిని గుర్తించిందన్నారు. పొట్టి శ్రీరాములు కృషి వల్లనే రాష్ట్రం ఏర్పడిందని, ఆయన వల్లనే మేము ఇక్కడ ఉన్నామన్నారు.మహాత్మాగాంధీ ఇచ్చిన ఆలోచన, మార్గదర్శకంలో, చూపించిన బాటలో నడిచిన మహాత్ముడు శ్రీ పొట్టి శ్రీరాములు అని, ఆయనని మహాత్మా శ్రీ పొట్టి శ్రీరాములు అని పిలవాలని ఉందన్నారు. ప్రజల కోసం దేశానికి లేదా రాష్ట్రానికి, తెలుగు భాష వారి కోసం ప్రాణాలను పోగొట్టుకున్నవారు పొట్టి శ్రీరాములు అని, నెల్లూరు జిల్లాలో పనిచేసేటప్పుడు మనసులో ఆయనని మహాత్ముడిగా భావించానన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు మాట్లాడే వాళ్ళందరికీ ఒక రాష్ట్రం ఉంటే బాగుంటుందని, వారికి ప్రభుత్వ పథకాలు అందించవచ్చని ఎంతో చిత్తశుద్ధి ఆలోచించి దానికి కృషి చేశారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన కృషిని గుర్తించి ఆయన బాటలో నడవాలని, రాష్ట్రానికి ఏ విధంగా మేలు చేయగలుగుతామనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాన్ని, జిల్లాని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మాలోల, డిపిఎం ఆనంద్, జిల్లా పర్యటక శాఖ అధికారి జయకుమార్ బాబు, డ్వామా పిడి సలీమ్ భాష, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్కియాలజి ఎడి రజిత, పర్యాటక శాఖ సిబ్బంది దీపక్, ఇంటాక్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, వై.సూర్యనారాయణ రెడ్డి, ఏపీ నాయి బ్రాహ్మణ సంఘం చైర్మన్ ఆదినారాయణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, జనసేన నాయకుడు ఈశ్వర్, వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తలారి కులాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ






**కందుకూరు, మార్చి 16 (నవభూమి)** పేదవారి సహాయార్థం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో కందుకూరు పట్టణంలో ఈ రోజు ప్రతి ఇంటిలో బట్టలు పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందించడం జరిగింది. సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ బట్టలని ఊరిబయట నివాసం ఉండే వృద్ధులకు, పిల్లలకు బట్టల అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మేము సైతం అంటూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సంస్థ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రెజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, ష%శీ%షుద్దీన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డీవో తహసిల్దార్‌లు కలిసి పాపంపేటపొలంలో భూమిని స్వాధీనం చేశారు

- బాధితుల పక్షాన నిలబడతాం.పరిటాల సునీత తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- 68 సెంట్ల స్థలాన్ని పరిటాల కుటుంబం స్వాధీనం చేసుకుని కాంప్లెక్స్ కడతారనే వార్తలు వినిపిస్తున్నాయి
- కోర్టు ద్వారా భవనాలను కొట్టించారు.అదే కోర్టు ద్వారా బాధితులకు స్థలాలు ఇప్పిస్తాం

**అనంతపురం బ్యూరో మార్చి 16 నవభూమి** అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని భూమిని స్వాధీనం చేయమంటే ప్రభుత్వ ప్లీడరు, అడ్వకేట్ జనరల్, రాప్తాడు ఎంఎల్ఎ, కలెక్టర్, ఆర్డిఒ, తహశీల్దార్ అందరూ కలిసి పాపంపేట పొలంలోని భూమిని స్వాధీనం చేశారని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గం సమన్వకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు 1990లో ఇచ్చిన ఆర్డర్ ప్రకారం అనంతపురం పట్టణానికి సంబంధించిన 106 సర్వే నంబరులో 68 సెంట్లు శోత్రియందారులకు స్వాధీనం చేయమని హై కోర్టు ఇచ్చింది. ఆరోజు నుంచి ఈరోజు వరకు అమలు చేయలేదని శోత్రియందారుల తరుపున శ్రావణ్‌కుమార్ హైకోర్టును ఆశ్రయించాడు. 1990లో ల్యాండ్ గ్రాంబింగ్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులో అది మునిసిపాలిటీ పరిధిలోని 106 సర్వే నంబరు అని, పాపంపేట పొలానికి సంబంధం లేదని గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి కలెక్టర్ తన అఫడవిట్‌లో నివేదిక ఇచ్చి దాన్ని ఆపగలిగారు. పిటీషనర్ అడిగిన భూమికి, పాపంపేట సర్వే నంబరులోని భూమికి సంబంధం లేదని ఫైలు చేయడంతో ఆ ప్రక్రియ ఆగింది. తెలుగుదేశం ప్రభుత్వం కుమ్మక్కైయింది. మునిసిపాలిటి పరిధిలోని భూమిని స్వాధీనం చేయమంటే ప్రభుత్వ ప్లీడరు, అడ్వకేట్ జనరల్, స్థానిక ఎంఎల్ఎ, కలెక్టర్, ఆర్డిఒ, తహశీల్దార్ అందరూ కలిసి పాపంపేట పొలంలోని భూమిని స్వాధీనం చేశారు. 150 మంది పోలీసులను, 200 మంది ప్రైవేట్ సైన్యాన్ని పెట్టి దౌర్జన్యంగా నిర్మాణాలను కూలదోసి దాదాపు 25 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించుకున్నారు. ఇది హైకోర్ట్ ఆదేశాలకు పూర్తి విరుద్ధం. ఈ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టును ఆశ్రయిస్తాం. బాధితుల పక్షాన నిలబడతాం. వారి స్థలాలు వారికి వచ్చేలా పోరాడతాం. పరిటాల సునీత తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. 2 వేల కోట్ల విలువైన శోత్రియం భూములను స్వాధీనం చేసుకోవాలనే కుట్రతో ప్రజల్లో భయభ్రాంతులకు గురిచేసే విధంగా పెద్ద ఎత్తున పోలీసులను మొహరించి కట్టడాలను కూల్చేశారు. చుట్టుపక్కల శోత్రియం భూముల్లో ఇళ్లు కట్టుకున్న వారందరూ భయంతో వచ్చి మమ్మల్ని సంప్రదించి డబ్బులు చెల్లించాలి, లేదంటే ఇళ్లను కూల్చేస్తాం, భూములను ఖాళీ చేయిస్తాం అనే మెసేజ్ ఇచ్చారు. పాపంపేట పొలం 106 సర్వే నంబరులోని 68 సెంట్లలో దాదాపు 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారిని చట్ట విరుద్ధంగా, హైకోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ, ఎలాంటి సర్వే లేకుండా, ఎలాంటి నోటీసులు లేకుండా వారి భవనాలను కూల్చి వేశారు. 150 మంది పోలీసులను తీసుకొచ్చి ప్రైవేట్ సైన్యాన్ని మొహరించి దుర్మార్గంగా రెవెన్యూ, పోలీసు అధికారులు, టిడిపి కార్యకర్తలు మూకుమ్మడిగా పేదల నివాసాలపై దాడులు చేశారు. రిటైర్డ్ జడ్జి కిష్టప్ప అక్కడికి వెళ్తే పక్కకు గెంటేశారు. జడ్జిగా పని చేసిన వ్యక్తిని ఇదేనా గౌరవించేది?. చట్టబద్ధంగా అమలు చేయమని అడిగిన రిటైర్డ్‌జడ్జి పట్ల వ్యవహరించిన తీరు జుగుప్సాకరంగా ఉంది. పేదల ఆర్తనాదాల మధ్య పరిటాల కుటుంబం జయకేతనాలు ఎగుర వేస్తున్నారు. వ్యవస్థ నిర్వీర్యం కావడానికి కారకులెవరు. కలెక్టర్ ఏమి చేస్తున్నారు. ఆర్‌డిఒ ఏమి చేస్తున్నారు. ఎస్పి ఏమి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తోంది. రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా?. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ఏమిటి...మీరు అమలు చేస్తోంది ఏమిటి?. ఒక 420 వెదవ తనకు సంబంధం లేని ఆస్తులపై అనేక దఫాలుగా కోర్టును సంప్రదిస్తూ కోర్టును తప్పుదారి పట్టిస్తూ ఫేక్ ఉత్తర్వులు, గ్రాబ్ ఉత్తర్వులు కిందిస్థాయిలో ఉన్న రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, రాజకీయ నాయకులు, స్థానిక ఎంఎల్ఎను లోబరుచుకుని కుమ్మక్కై 2 వేల కోట్ల రూపాయల ఆస్తులను కబ్జా చేసేందుకు శ్రీకారం చుట్టారు.చంద్రబాబు, లోకేష్‌బాబు ఏమి చేస్తున్నారు? మీ దృష్టికి వచ్చిందా?. 120/83 రిట్‌పిటీషన్‌కు సంబంధించి 1990లో ఇచ్చిన జడ్జిమెంట్ మేరకు కనబరిచిన సర్వే నంబర్లలో పొందుపరిచిన భూమిని మాత్రమే సర్వే చేయమని, చట్టపరంగా నోటీసులు ఇచ్చి ఎవిక్షన్ చేయించమని పేర్కొన్నారు. ఎవిక్షన్ అంటే నోటీసులు ఇవ్వాలి, సర్వే చేయాల్సి ఉంది. పెండింగ్ షూట్స్ ఉన్నవాటి జోలికి వెళ్లొద్దని స్పష్టంగా పేర్కొన్నారు. 8 మంది బాధితులు సివిల్ కోర్ట్‌లో షూట్స్ ఫైల్ చేశారు. అవి పెండింగ్‌ఉన్నాయి. సహదేవనాయుడు అనే వ్యక్తికి 2023లో కోర్ట్ పర్మినెంట్ ఇంజెక్షన్ ఇచ్చింది. సివిల్ కోర్ట్‌లో షూట్స్ పెండింగ్‌లో ఉన్న స్థలాలకు జోలికి వెళ్లొద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పినా ధిక్కరించి తొలిగించారు. రాష్ట్రంలో న్యాయం, చట్టం అమలయ్యే పరిస్థితి ఉందా? పాపంపేట పొలానికి సంబంధించి గత 3%–%4 నెలల్లో వందలాది మందికి నోటీసులు ఇచ్చారు. పరిటాల బంధువులు య్శోత్రియం భూములను జిపిఎలు చేయించుకున్నారు. శోత్రియందారులు ఎప్పుడో వదిలేసిన భూముల్లో పేదలు అప్పట్లో ఇళ్ల నిర్మాణాలు చేసుకున్నారు. అలాంటి వాటిని స్వాధీనం చేసుకోవాలి, అడ్డం పెట్టుకుని డబ్బులు వసూలు చేయాలనే ఆలోచనతోనే మోహన్‌కుమార్ అనే తహశీల్దార్‌ను తెచ్చుకున్నారు. ఆ తహశీల్దార్‌కు ఈ కేసులో పూర్తిగా లొసుగులు తెలుసు. అందుకే ఏరికోరి ఇక్కడికి పోస్టింగ్ వేయించుకున్నారు. గతంలో ఆయన ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన కాలంలో వాస్తవాలను కలెక్టర్ ద్వారా కోర్టు ముందు ఉంచారు. ల్యాండ్ గ్రాబింగ్ కేసు మునిసిపాలిటీ భూములకు మాత్రమే వర్తిస్తుంది. ఈ ల్యాండ్ గ్రాబింగ్ కేసులో అనంతపురం మునిసిపాలిటీ పరిధిలో 106%–%1 సర్వే నంబరులో 68 సెంట్లు, 119%–%2 సర్వే నంబర్‌లో ఎకరా 5 సెంట్లు భూముల్లో ఆక్రమణదారుల నుంచి ఎవిక్సిన్ చేయించి స్వాధీనం చేయాలని 1990లో కోర్టు తీర్పు ఇచ్చింది. దీనిపై అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. 1997లో 119%–%2 సర్వే నంబరులో ఎకరా 5 సెంట్లను ల్యాండ్ గ్రాబర్స్ నుంచి ఎవిక్ చేసి ఇచ్చినట్లు రికార్డులు ఉన్నాయి. అప్పట్లోనే భూములను వారికి స్వాధీనం చేసినట్లు రికార్డులు ఉన్నాయి. ఈ రికార్డులున్నప్పటికీ శ్రావణ్‌కుమార్ అనే వ్యక్తి 2021లో వేసిన రిట్ పిటిషన్‌లో మళ్లీ 119%–%2 సర్వే నంబరులోని భూములను కూడా స్వాధీనం చేయాలని కోరాడు. ఇదే భూమిని తమకు స్వాధీనం చేశారని 1995లో ఆయన పూర్వీకులు ఎంఆర్‌ఒకు లేఖ రాశారు. 1997లో ఆర్‌డిఒ కూడా లేఖ రాశాడు. 119%–%2 సర్వే నంబరులోని భూములు స్వాధీనం చేశామని, 106%–%1లో భూమిని స్వాధీనం చేయాల్సి ఉందని రాశారు. ఆ రెండు సర్వే నంబర్లలో భూములను వారి పూర్వీకులే అమ్ముకున్నారు. ఇది తెలిసికూడా 420 శ్రావణ్‌కుమార్ మళ్లీ ఆ రెండు సర్వేనంబర్లలో భూములు స్వాధీనం చేయాలంటూ కోర్టులో వేశాడు. తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఇచ్చింది. నేను ఏమ్మెల్యే గా ఉన్న సమయంలో బాధితులు వచ్చి కలిశారు. వెంటనే నేను కలెక్టర్‌ను కలిసి అన్నీ వివరించా. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇన్నేళ్లుగా ఎలా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటారు? ఒకసారి రికార్డులు పరిశీలించాలని కోరా. ఆరోజు ఇదే తహశీల్దార్ మోహన్‌కుమార్ మొత్తం రికార్డులు తీసుకొచ్చి ముందు ఉంచారు. అనంతపురం మునిసిపాలిటి పరిధిలోని 106%–%1 సర్వే నంబరులోని 68 సెంట్లును స్వాధీనం చేయాలని ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు తీర్పునిచ్చింది. అయితే శ్రావణ్‌కుమార్ అడుగుతోంది పాపంపేటలోని 106 సర్వే నంబరు భూమి. ఈ భూమికి శ్రావణ్‌కుమార్, శోత్రియందారులకు సంబంధం లేదు. ఇదే విషయాన్ని అప్పట్లో అధికారులు హైకోర్టుకు తెలిపారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు ఇలాంటి పనులు సాగనీయడని భావించి సైలెంట్ అయిపోయాడు. మోహన్‌కుమార్‌ను మళ్లీ తహశీల్దార్‌గా తీసుకొచ్చుకున్నారు. 106 సర్వే నంబరు మునిసిపాలిటీ పరిధిలోనిదని, పాపంపేట పరిధిలోని 106 సర్వే నంబరు భూమి ఇవ్వడానికి వీలుకాదనే విషయం ఆ తహశీల్దార్‌కు తెలుసు. మరి కలెక్టర్‌కు ఈవిషయాలన్ని ఎందుకు దాచిపెట్టారు 2014%–%19 వరకు పరిటాల సునీత ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు విద్యారణ్యనగర్‌లోని 300 మందితో 8 కోట్ల రూపాయలు వసూళ్లు చేశారు. ఇంత డబ్బులు వసూలు చేసి కూడా పరిటాల రవీంద్ర కాలనీ అని బోర్డు పెట్టుకున్నారు. మళ్లీ ఇప్పుడు శోత్రియం భూములను కబ్జా చేయాలని చూస్తున్నారు. బాధితుల్లో తెలుగుదేశం పార్టీ వారుకూడా ఉన్నారు. ఖచ్చితంగా ఆర్డిఒ, తహశీల్దార్‌ను కోర్టుకు లాగుతాం. కలెక్టర్ తెలిసి చేశాడా? తెలీక చేశాడా? ఫలితం మాత్రం అనుభవిస్తారు. కోర్టు ద్వారా భవనాలను కొట్టించారు...అదే కోర్టు ద్వారా బాధితులకు స్థలాలు ఇప్పిస్తాం.68 సెంట్ల స్థలాన్ని పరిటాల కుటుంబం స్వాధీనం చేసుకుని కాంప్లెక్స్ కడతారనే వార్తలు ఆ ప్రాంతంలో చక్కర్లు కొడుతున్నాయి.



# వైయస్సార్సీపి మండల ఎగ్జిట్ మెంబర్గా శ్రీకాంత్ గౌడ్

◆ శ్రీకాంత్ గౌడ్‌ను సన్మానించిన నాయకులు

**కౌతాళం, మార్చి13(నవభూమి):** కౌతాళం మండల వైయస్సార్సీపి మండల ఎగ్జిట్ మెంబర్ గా ఎన్నికైన అగసల దీన్ని గ్రామ నాయకులు శ్రీకాంత్ గౌడ్ ని, సర్పంచ్ పామన్న ని ఆదివారం గ్రామ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో కష్టపడిన వాళ్లకు తగిన గుర్తింపు ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. మాకు ఇలాంటి స్థానం కల్పించినందుకు రుణపడి ఉంటామన్నారు. అందరూ కలిసి పార్టీని బలోపేతం చేస్తామని ప్రజల తరపున ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్, ఉదయ గౌడ్ , వీరభద్ర గౌడ్ , ఎస్కే ఎల్లప్ప , దేవరాజ్, వినోద్ , రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**పదోవ తరగతి 100 % ఉత్తీర్ణతే లక్ష్యం**

**పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నీ సౌకర్యలు సిద్ధం చేశాం..!**

**ఎంఈఓ-2 బళ్లారి రామ్మూర్తి వెల్లడి..!**




**పెద్దకడబూరు మార్చి 16 (నవభూమి)**పెద్ద కడబూరు మండలంలోనూ అలాగే ఆయా గ్రామాలలోనూ 2024-25 సంవత్సరానికి పదవ తరగతి లో 100% శాతం ఉత్తీర్ణతే లక్ష్య మంటూ ఎంఈఓ- 2 రామ్మూర్తి ఆదివారం పత్రిక విలేకరులకు తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దాదాపు 9 ఉన్నత పాఠశాలలో ఉన్నాయని ఇందులో 690 మంది విద్యార్థులు పదోవ తరగతి పరీక్షలు రాయడం జరుగుతుందని తెలిపారు,అయితే మండల కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాల ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సిద్ధం చేశామనీ తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో కాలిపోయిన ఇల్లు

**రూ.3,50,000 ఆస్తి నష్టం**

**కుటుంబాన్ని ప్రభుత్వం అందుకోవాలని బాధితుడి మొర**



**కౌతాళం, మార్చి16(నవభూమి):** మండలంలోని కుంటనహాల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు రఫిక్ ఇంటిలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు మొత్తం కాలిపోయింది. శుక్రవారం తన కుటుంబ సభ్యులు కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప లోని పెళ్లి శుభకార్యానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో పొగలు రావడంతో చుట్టుపక్కల కాలనీవాసులు గమనించి మంటలను అదుపు చేసి ఆర్పివేశారు. కొంచెం ఆలస్యమైన గ్యాస్ సిలిండర్ పేలి భారీ ప్రాణ నష్టం జరిగేదని, పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఇంటిలోని సామాన్లు , ఫ్రిడ్జ్, రూ.80 వేల నగదు , ఇంటి పత్రాలు , పిల్లల స్కూల్ సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం , విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని తెలుగుదేశం మైనార్టీ నాయకులు రఫిక్ బోరున విలిపించాడు. సర్వం కోల్పోయామని వాపోయాడు.

## పొట్టి శ్రీరాములు నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు



**బాపట్ల - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన మహా నీయుడు పొట్టి శ్రీరాములు ఆని ఆయన చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ టిడిపి నాయకులు రైల్వే బోర్డు మెంబర్ పఠాన్ రాజేష్ తెలిపారు.ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గవిని ప్రసాద్,నక్క ప్రకాష్,జంగా జ్యోతి ప్రసాద్,వెంకటేశ్వర్లు,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు



**బాపట్ల - నవభూమి :** పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరికీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శు భాకాంక్షలు తెలిపారు.పరీక్షల్లో విద్యార్థులంతా అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అందరూ చక్కగా పరీక్షలు రాయాలని,ఏడాది పాటు కటోర శ్రమతో చదివారని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,ఇలాంటి ఒత్తిడి లేకుండా ఆందోళనకు గురికావద్దన్నారు. ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇదే అన్నారు.ప్రశాంతంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయాలన్నారు.పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు పునాదిని అన్నారు.ఎవరు కూడా ఇలాంటి ఆందోళన చెందకుండా ఒత్తిడి గురు కాకుండా ప్రశాంతంగా మనసును కేంద్రీకరించి స్పష్టంగా పరీక్ష రాయాలన్నారు.విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

### శక్తి స్వరూపిణి, మహిమాన్వితురాలు

# శ్రీ ముత్యాలమ్మ వారు

◆ కొలిచిన వారికి కొంగు బంగారంగా వరాలిస్తున్న అమ్మవారు
◆ ఎందరికో ఉద్యోగాలు... ఆరోగ్యాలు బాగు చేసిన అమ్మవారు
◆ లక్షలాది సంఖ్యలో అమ్మవారిని కొలుస్తున్న భక్తులు



**కౌతాళం, మార్చి16,(నవభూమి):** శ్రీ ముత్యాలమ్మా పాహిమాం%ా రక్షమామ్ నిను కొలుచు భాగ్యం భక్తుల పూర్వ జన్మ సుకృతం. నమ్మి కొలిచే భక్తులకు కొంగు బంగారంగా వరాలిచ్చే అమ్మవారిగానూ... భక్తుల గుండె చప్పుడుగానూ, ఆరాధ్య దైవంగా శ్రీ ముత్యాలమ్మ వారు కొలవబడుతున్నారు.
ప్రజల ఆరోగ్య, ఉద్యోగప్రదాయినిగా ముత్యాలమ్మవ్వ వారు విరాజిల్లుతున్నారు. వివిధ జబ్బులతో బాధపడుతున్న ప్రజలెందరివో ఆరోగ్యాలను నయం చేశారని భక్తులు పేర్కొంటున్నారు. అలాగే అమ్మవారి చల్లని ఆశీసులతో ఉద్యోగ రంగాల్లో ఎందరో స్థిరపడ్డారు. ఎందరో భక్తుల ఆరోగ్యాన్ని బాగు చేసిన అమ్మవారు ప్రజల ఆరాధ్య దైవంగా పిలవబడుతున్నారు. నమ్మిన వారికి అమ్మవారు అండగా నిలుస్తున్నారు. భక్తుల ఇంటి ఇలవేల్పుగా కొలుస్తున్నారు. గుంతకల్ మండలం జి.కొట్టాల గ్రామంలోని ముత్యాలమ్మపేటలో కొలువుదీరిన శ్రీ ముత్యాల పల్లె ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం సుందరంగా అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని, పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు కోరికలు నెరవేరిన భక్తులు ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కొలిచే వారికి కొంగు బంగారంగా వరాలి చ్చే అమ్మవారిగా ముత్యాలమ్మవ్వ వారు పేరు గాంచారు. భక్తుల ఆరాధ్య దైవంగానూ, ఇంటికి ఇలవేల్పుగానూ అమ్మవారు పిలువబడుతున్నారు. భక్తులు మనస్సులో కోరిక కోరుకుని అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి పూజల్లో పాల్గొని వెళ్లినా తమ కోరికలు నెరవేరుతున్నాయని భక్తులు చెబుతున్నారు. ఎందరో రాజకీయ ప్రముఖులు, హృద్రోగ సమస్యలు ఉన్న వారు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొంటున్నారు. వారి సమస్యలను పరిష్కరించుకుంటున్నారు ఆది, మంగళ, శుక్ర వారాల్లో ముత్యాలమ్మవ్వ ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తారు.

## పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి



**బాపట్ల - నవభూమి :** ప్రాణ త్యాగంతో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన అమరజీవి పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో ఆదివారం జరిగింది.అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అధికారులు,పుర ప్రముఖులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అహింస పద్ధతిలో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయులు శ్రీపొట్టి శ్రీరాములని జిల్లా కలెక్టర్ చెప్పారు.ఆంధ్ర రాష్ట్ర సాధకుడిగా శ్రీపొట్టి శ్రీరాములు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.తమిళనాడులో మిళితమైన తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,సమస్యలను గుర్తించడమే గాకుండా,విశేషంగా పోరాడిన గొప్ప యోధుడన్నారు.తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 50 రోజులకు పైగానే ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు.ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రం కావాలని చేపట్టిన పోరాటంలో తన ప్రాణాలను పణంగా పెట్టారన్నారు.మానవులకు సాధ్యం కాదేమో అనిపించేలా పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టారని వివరించారు.సమాజంలో నేటి యువత ఆయన కృషిని గుర్తించలేకపోవడం బాధాకరమన్నారు. హైదరాబాద్ రాజధానిగా 60 ఏళ్ళు గడిచిన తదుపరి మరో ఉద్యమంపైకి లేవడంతో తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలుగా విడిపోయిందన్నారు.రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ఏర్పడిన ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలోకి రానుందన్నారు.పొట్టి శ్రీరాముల ప్రాణత్యాగం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి కలిగించాలని పాఠ్యాంశాలలో ఉంచినప్పటికీ యువత గుర్తించలేక పోతుందన్నారు.తెలుగు రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాముల కావాలని ఆయన కోరారు.భాష ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడటానికి ఆద్యుడు పొట్టి శ్రీరాములేనని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రం నిర్మాణంలో పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు.ఆయన పోరాటంతోనే ఏపీ ఏర్పడిరదని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,చీరాల ఆర్డీవో చంద్రశేఖర్,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని శివలీల,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,డీఈఓ పురుషోత్తం,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ,జిల్లా అధికారులు,టిడిపి నాయకులు రామ సుబ్బారావు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ

# ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

◆ తెలుగు వారిని, తెలుగు ఖ్యాతిని గుర్తించేది టీడీపీ మాత్రమే
◆ అమరజీవి జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం మార్చి 16 నవభూమి** తెలుగు వారు ఎక్కడ ఉన్నా..తెలుగు ఖ్యాతిని గుర్తించేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన టీడీపీ నాయకులతో కలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. ఆయన త్యాగాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. భావి తరాలకు ఆయన గురించి తెలిసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడంపై హర్షనీయమని ఆయన అన్నారు. అలాగే ఆయన గ్రామంలో మ్యూజియం ఏర్పాటు, ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారన్నారు. ఆ మహానీయుని విషయంలో గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా ఆలోచించలేదన్నారు. ఉన్నత స్థానంలో తెలుగువారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజారావు, మల్లెల దుర్గేశ్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహా, కొత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపా మచ్చ నర్సింహులు, కృష్ణం రఘు, తాటి మధు, టీడీపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, యేటూరి మహేష్, వన్నూరప్ప, ఓంకార్ రెడ్డి, బండి కాశి విశ్వనాథ్, గోపాల్ గౌడ్, నెట్టమ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సాలయాన్ని

# పరిశీలించిన మునిసిపల్ కమిషనర్



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని రాజీవగాంధీ గాంధీ కాలనీ నందు గల వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సాలయమును ఆదివారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు.పట్టణ పరిధిలో స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారు ఆదివారం పలు వార్డుల నందు వీధి కుక్కలను పట్టి శస్త్ర చికిత్సలయమునకు తరలించారు.సంతాన ఉత్పత్తి నిరోధించే దానికి తీసుకోవలసిన చర్యలను గురించి కమిషనర్‌తో ప్రతినిధులు చర్చించారు.పట్టణంలో ఈ యొక్క ప్రక్రియను కొనసాగిస్థామని కమిషనర్‌కి తెలిపారు.ఈ చికిత్సల ద్వారా వీధి కుక్కల బెడద నుండి ఇబ్బందులు ఉండవని అన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మార్చి 16,(నవభూమి)::**అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని రాంజీ నగర్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వైసిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలనునాయకులతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మార్చి 16,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని రంగనాయకుల పేటలో వెలసి ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి రథోత్సవం సందర్భంగా నెల్లూరు 6వ డివిజన్ సెట్టిగుంట రోడ్డు లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం ప్రసాదాన్ని భక్తులకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం స్థానిక ప్రజలు,పార్టీ నేతలు,కార్యకర్తలను చంద్రశేఖర్ రెడ్డి కలుసుకొని వారితో ఆప్యాయంగా మాట్లాడారు.

## పొట్టి శ్రీరాములుకు ఘననివాళి



**బాపట్ల - నవభూమి :** ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు మందపాటి ఆంధ్రయ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుర్లె రామ సుబ్బారావు,శిలం శ్రీనివాసరావు,చేజర్ల సతీష్,ఆడే వంశీ,షాలెంరాజు ప్రసాదు,అంకాల శీను లక్ష్మీనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం కొల్లేటికోట ఉత్సవాల సందర్భంగా వచ్చిన కానుకలివే..



**దెందులూరు మార్చి 16 నవభూమి** కొల్లేటికోటలో అమ్మలకే అమ్మగా పేరుపొందిన శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఈరోజు అనగా ఆదివారం వచ్చిన కానుగులు వివరాలను శ్రీ పెద్దింట్లమ్మ ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాసరావు ప్రకటించారు .ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం - 24630/-అంతరాలయ దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం -5195 కేశఖండనశాల ద్వారా వచ్చిన ఆదాయం-4920/- పెద్ద తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం %-% 1700/-చిన్న తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం-6880/-లడ్డు ప్రసాదం ద్వారా వచ్చిన ఆదాయం-95160/-రూమ్స్ అద్దె ద్వారా వచ్చిన ఆదాయం-3400/- ఫొటోస్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం-4310/- విరాళం ద్వారా వచ్చిన ఆదాయం - 65530/-వాహన పూజ ద్వారా వచ్చిన ఆదాయం - 50/-ఈరోజు వచ్చిన మొత్తం ఆదాయము-లి2,58,530 మాత్రమే నేనని ఆలయ కమిటీ ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు





## దళితుల భూములను.. దళితులకే ఇవ్వాలి

**నెల్లూరు,మార్చి 16,(నవభూమి)::**నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట మండల పరిధిలోని కొరుకుటూరు గ్రామంలో 1993వ సంవత్సరంలో 23 మంది దళితులకు ఇచ్చిన భూములకు సంబంధించి.. కొంతమంది అగ్రవర్ణాలు అక్రమంగా సాగు చేస్తున్నారని.. ఈ భూములను దళితులకే ఇవ్వాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ డిమాండ్ చేశారు.నెల్లూరు నగరంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1993వ సంవత్సరంలో 25 ఎకరాల భూమిని పట్టాల రూపంలో ఇచ్చారని,కానీ ఇవి అప్పటి నుంచి నిరుపయోగంగా ఉన్నాయన్నారు.గత కొంతకాలం నుంచి అగ్రవర్ణాలు ఈ భూముల్లో ప్రవేశించి,ఫిల్టర్ మోటర్ల ద్వారా సాగు చేసుకుంటున్నారని, దళితుల భూముల్లోకి ఇతరులు ఎలా వస్తారని ప్రశ్నించారు.తమ తప్పు ఎక్కడ బయటపడుతుందన్న సాకుతో స్మశాన వాటికకు సంబంధించి ఎస్టీలకు,మాదిగలకు మధ్య వివాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కేటాయించిన దళిత భూములను.. దళితులకే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ మాజీ నేత కుడుముల సుబ్బారావు,పలిగిలి చిన్నయ్య,డానియల్, కొవ్వారపు నాగేశ్వరరావు,నాగార్జున, పలువురు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు

## సిబిజెడ్ చర్చి న్యూటన్ బెల్ టవర్ ఆవిష్కరణ



**బాపట్ల - నవభూమి :** సిబిజెడ్ చర్చి ఆవరణలో నూతనముగా రూ.40 లక్షలతో నిర్మించిన న్యూటన్ బెల్ టవర్‌ను సిబిజెడ్ చర్చి సంఘ సెక్రటరీ జె.క్రిస్టఫర్ అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించారు.బెల్ టవర్‌ను నిర్మాణమునకు పూర్తి ఆర్థిక సహకారమును అమెరికా దేశంలో ఎన్అర్ఐ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్న బాపట్ల సంఘ సభ్యులు,స్థానికులు తాడికొండ శామ్యూల్ జాన్సన్ కుటుంబ సభ్యులు ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు రెవరెండ్ యం.పవిత్ర కుమార్,రాహుల్ దేవ్, కెజెవి శుభకర్,టి.ప్రేమ్చంద్,దానియేల్,స్త్రీల సమాజ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**మాడుగుల మార్చి 16 నవభూమి :** మండలం లోని తురువోలు గ్రామం లో చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తురువోలు హైస్కూల్ లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తురువోలు గ్రామం లోని బస్ స్టాప్ వద్ద ఎండలు ఎక్కువ అవుతుండటం కారణంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో రీజనల్ చైర్ పర్సన్ పుట్టా నానాజీ , జొన్ చైర్ పర్సన్ శ్రీనాథు అప్పారావు , పివిస్టీ లు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరం

**ఆ మహనీయుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి**

**జిల్లాకు ఆ ధన్యజీవి పేరు పెట్టడం మనందరికి గర్వకారణం**

**నెల్లూరు కలెక్టర్ ఆనంద్**

**ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి**

**నెల్లూరు,మార్చి 16,(నవభూమి):**ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను పణంగా పెట్టిన పొట్టి శ్రీరాములు త్యాగాలు చరిత్రలో అజరామరంగా నిలిచి ఉంటాయని కలెక్టర్ ఆనంద్ అన్నారు.ఆదివారం ఉదయం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ ఆనంద్,కమిషనర్ సూర్య తేజ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో దేశంలోనే గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆ మహనీయుని పోరాటస్ఫూర్తితోనే మనదేశంలో భాష ఆధారంగా అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. స్వాతంత్ర్య భారతావని ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు కూడా అన్ని రాష్ట్రాలు వారి వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఎటువంటి వివాదాలు లేకుండా ఐక్యతగా ఉండడానికి ప్రధాన కారణం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే అని గుర్తు చేశారు.పొట్టి శ్రీరాములు గారు మన జిల్లా వాసి కావడం... మనందరి గర్వకారణమన్నారు. అమరజీవిని స్మరించుకోవడం, నివాళులర్పించడం మనందరి బాధ్యతగా కలెక్టర్ చెప్పారు.రాష్ట్ర అవతరణకు,దేశ స్వాతంత్ర్య సమరంలో ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయమని, ఆయన స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, పలువురు ఆర్యవైశ్య నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





### 11 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి

## మౌలిక వసతులు కల్పించండి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల కర్లపాలెం రోడ్డు ఏజీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురు ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని 29-3-2012న జాయింట్ కలెక్టర్ కోర్ట్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని బిఎస్పి పార్టీ బాపట్ల ఇంచార్జ్ గుదే రాజారావు కోరారు.బాపట్ల రైతు బజార్ ఎదురుగల బి.ఎస్.పి కార్యాలయంలో భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూర్పు బాపట్ల పరిధి ఏజీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురు సర్వే నెంబరు 1402,3బి,1403,1ఏ,1సి,2ఏ,2బి, పార్ట్ 1407,3డి,పడమర బాపట్ల 1391/92 నుంచి 1397 తదితర సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూములపై నివేశన స్థలాల పట్టాలు 2011లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ఆనాటి అసైన్ కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే గాదె వెంకటరెడ్డి కలెక్టర్,ఆర్డిఓ,తాసిల్దార్ పట్టాలు ఇచ్చారన్నారు.అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ మాట్లాడుతూ పట్టాలు ఇచ్చిన భూములలో తూర్పు బాపట్లలో,పేదలు,ఎస్సీ,ఎస్టీ,బీసీలు గత 11 సంవత్సరాలుగా గృహ నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారని మాజీ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీ పేరుతో కొనసాగుతున్న నివాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించకుండా గత వైసీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి అడ్డుకొని పేదలని వేధించారన్నారు.నిరుపేదలని నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో ప్రజలను వేధించడం వలన వైసీపీ ఎమ్మెల్యేని ఓడిరచారన్నారు.ఈ దుస్థితి స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెచ్చుకోవద్దని హితావు పలికారు.పేదలు నివాసముంటున్న కర్లపాలెం రోడ్డులోని ఏజీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఉన్న మాజీ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీ నివాసుల భూమి ఖాళీ చేయాలని కొందరు వ్యక్తులు ప్రచారం చేయిస్తున్నారని నివాసులు భయపడుతున్నారు.ఈ విషయంపై ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నివాసులకి అండగా నిలవాలని విద్యుత్ సౌకర్యం కల్పించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.పడమర బాపట్ల పరిధిలో ప్రభుత్వ భూములలో ప్రస్తుత ప్రభుత్వం నివేశన స్థలాలు నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మిగిలిన ప్రభుత్వ భూములు భూమిలేని నిరుపేదలకు పంచాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం బాపట్ల ప్రెసిడెంట్ నారాయణ,బాపట్ల డివిజన్ కార్యదర్శి మువ్వల పల్లవి,ప్రగతిశీల యువజన సంఘం బాపట్ల డివిజన్ ప్రెసిడెంట్ ఎస్డి హాఫిజ్ పాల్గొన్నారు.




## తాండ్రకు సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ సైనిక సంక్షమ సంఘం



**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర అధ్యక్షునిగా పోటీ చేస్తున్న మాజీ సైనిక సంక్షమ సంఘం జిల్లా అధ్యకులు తాండ్ర సాంబశివరావుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ అన్ని విషయాలలో అండగా ఉంటామని మాజీ సైనిక సంక్షమ సంఘం అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి తెలిపారు.పట్టణంలోని విజయలక్ష్మి పురంలోని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో సాదారణ జనరల్ బాడి సమావేశాన్ని జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్లమంద ఖర్చులు జమలు తెలియజేసిన అనంతరం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికుల సమస్యల పై చర్చించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.వచ్చే ఆదివారం అనగా 23 మార్చ్ 2025వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల ఎన్నికలలో అధ్యక్షునిగా పోటీ చేసే స్థాయికి వెళ్ళే విధంగా తనకు అన్ని విషయాలలో సహకరించిన బాపట్ల జిల్లాలోని ప్రతి మాజీ సైనికునికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడితే ఇంకా రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించటానికి రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ప్రతి మాజీ సైనికుని సమస్యను తన కుటుంబ సభ్యుల సమస్యగానే భావించి పరిష్కరిస్తానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తాను అని స్టేట్ ప్రెసిడెంట్ అభ్యర్థి తాండ్ర సాంబశివరావు తెలిపారు.బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సైనికులు అందరూ తాండ్ర సాంబశివరావుకు సంపూర్ణ మద్దతు తెలియజేసి,రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో అన్ని విషయాలలో ఉంటామన్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లా వాసిగా స్టేట్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా సరైన నాయకుడు తాండ్ర సాంబశివరావు పోటీ చేయటం మా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మాజీ సైనికులకు అందరికీ గర్వ కారణం అన్నారు.అసోసియేషన్ సెక్రటరీ షేక్ కరిముల్లా మాట్లాడుతూ బైక్ గుర్తుపై ఓటు వేయాలని, తాండ్ర సాంబశివరావు నాయకత్వం వర్ధిల్లాలి అని హోరెత్తించి భారత మాతకు జేజేలు పలికారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,బాపట్ల అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అశోధి రామకృష్ణా రెడ్డి,ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు,షేక్ నిజాముద్దీన్‌లు,సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ కృష్ణారావు, కే.ఆంజనేయులు,అబ్దుల్ రజాక్,పూరి బండి సాంబశివరావు, ఏమినేని సురేంద్ర,ఎమ్‌కే రెడ్డి,మునిపల్లె శ్రీనివాసరావు, పూడానాగరాజు,రాంప్రసాద్ రెడ్డి,రామాంజనేయులు, ఎస్బిఐ ఖలీల్,కోకి ధర్మారెడ్డి, పోతురాజు రెడ్డి,ప్రకాశం,రుక్మధరరావు,కరి సుబ్బారావు,దోమా శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ విజయవంతం



**పిఠాపురం** పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిన్న పిఠాపురంలో జరిగిన జయకేతనం సభ విజయవంతం అయ్యిందని ఏ ఎస్ పేట మండలం కన్వీనర్ అక్బర్ తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి నాలుగు బస్ లు ఏర్పాటు చేసిన వేములపాటి అజయ్ కుమార్ కి ప్రత్యేక ధాన్యవధములు తెలిపారు..అజయ్ సూచనలు పాటిస్తు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయడ%శీ% జరిగింది అన్నారు.. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరు పేరునా నా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం విజవంతం కావడానికి కి ఒక నెల ముందు నుంచీ పక్క ప్రణాళిక తో నెల్లూరు నుండి సభకు విచ్చేసిన అందరికీ భోజన వసతి సదుపాయం లోఎలాంటి అశౌక్యం జరగకుండా చూసుకున్నా నెల్లూరు జిల్లా ఇన్చార్జి వేములపాటి అజయ్ కుమార్ కి ఆత్మకూరు నియోజకవర్గం లోని ఎ ఎస్ పేట మండలం అందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.మా ఆశయం ఒక్కటే ప్రజలకు వీలు అయినన్ని మంచి పనులను చేయడం, ఎలాంటి లాభాపేక్ష లేకుండా చిత్తశుద్ధితో ఏ. ఎస్.పేట లో జనసేన పార్టీని అభివృద్ధి చేయడం...దానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు..

## మంత్రి లోకేష్‌కు రుణపడి ఉంటాం

**కాశినాయన మార్చి 16 ( నవభూమి)** శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఫారెస్ట్ అధికారులు ఇటీవల పలు భవనాలను కూల్చివేసిన విషయం తెలిసిందే.ఈ విషయంపై నారా లోకేష్ స్పందించి ఆయన తరపున ఖాదీ%ు% గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరిని జ్యోతి క్షేత్రానికి పంపించి పునర్నిర్మాణ పనులు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.అప్పటినుండి పనులు పూర్తయ్యే వరకు ఆయన పర్యవేక్షిస్తున్నారు. దీంతో స్థానిక టిడిపి నాయకులు పునర్నిర్మాణ పనులు పూర్తయిన భవనం వద్ద థాంక్యూ లోకేష్ సార్ అనే పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలక్షలాదిమంది జ్యోతి క్షేత్ర భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా స్పందించిన వెంటనే కూల్చివేతలను పునర్నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నారా లోకేష్ నిలిచిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం మాట చెప్పిందంటే పూర్తి చేసే వరకు నిద్రపోమన్నారు , మంత్రి నారా లోకేష్ కు కాశిరెడ్డి నాయన భక్తులు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఖాదీ%ు% గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి,టిడిపి నాయకులు రాజా రెడ్డి, రవీంద్రారెడ్డి, గురివిరెడ్డి, బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి,రమణారెడ్డి, కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, కల్వకురి రమణ, రోహిత్ రెడ్డి,గురువయ్య, విజయ్ కుమార్ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు




## 30 లక్షలతో మల్టీపర్పస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మామిడికుదురు. మార్చి16. నవభూమి.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మామిడికుదురు శ్రీ గోకవరపు గణాధిపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ భవన నిర్మాణానికి రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆదివారం శంకుస్థాపన చేశారు ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ భూపతి నాగేశ్వరరావు స్మారకార్థంగా అతని కుటుంబ సభ్యులు 30 లక్షల వ్యయంతో . ఈ భవనాన్ని నిర్మించనున్నారు దాతల సహకారంతో ఈ పాఠశాలకు అవసరమైన వసతులు. ఏర్పడతాయన్నారు అనంతరం ఎంపీపీ కుసుమ వనజ కుమారి శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది ఇందులో చదువుకున్న వారంతా ఐఏఎస్. ఐపీఎస్. డాక్టర్స్. న్యాయవాదులు. జడ్జీలు. జర్నలిస్టులు. ఎమ్మెల్యేలుగా . బాక్సింగ్ ఫైటర్లుగా బిజినెస్ మాన్స్ గా ఎంతోమంది తయారయ్యారు ఈ పూర్వ విద్యార్థులే స్కూలు మౌలిక వసతులకు దోహదపడుతున్నారని అలాగే డాక్టర్ భూపతి నాగేశ్వరరావు డాక్టర్ గా పది రూపాయలు ఫీజుతో పేద వర్గాల ప్రజలకు ఎంతో సేవ చేసిన మహోన్నత వ్యక్తిని ఆయన స్ఫూర్తితో కుటుంబ సభ్యులు 30 లక్షలతో మల్టీపర్పస్ భవనాన్ని నిర్మాణాన్ని నిర్మించటం చాలా ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు. ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ లు భూపతి కుటుంబ సభ్య పలువురు నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



## శిఖర ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు



**మాడుగుల మార్చి 16 నవభూమి :** నియోజక వర్గం లోని దేవరాపల్లి మండలం ఎన్ జి నగరం గ్రామం లో గ్రామ దేవత శ్రీ నూకలమ్మ తల్లి ఆలయ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి కాకాణి ఘననివాళి



**నెల్లూరు,మార్చి 16,(నవభూమి)::**అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పలువురు ఆర్యవైశ్య సోదరులతో కలసి మాజీ మంత్రి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే నినాదంతో,ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.అమరజీవి త్యాగానికి ప్రతిఫలంగా తెలుగువారి కోసం ఆంధ్ర రాష్ట్రం అవతరిచ్చిందన్నారు.పొట్టి శ్రీరాములు పేరిట నెల్లూరు జిల్లాకు నామకరణం చేయాలని, దశాబ్దాలుగా పలువురు అనేక విజ్ఞప్తులు చేసినా, పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు.పొట్టి శ్రీరాములుకి నెల్లూరు జిల్లాకు ఉన్న అనుబంధ,సంబంధాల దృష్ట్యా,నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టడం సమంజసమనే భావించిన కార్యరూపం దాల్చలేదన్నారు.నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసి,దశాబ్దాలుగా పెండింగులో ఉన్న అమరజీవి అభిమానుల కోరిక తీర్చిన మహనీయుడు స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు.అమరజీవి అడుగుజాడల్లో ఆయన ఆలోచనలకు,ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ,ప్రజలకు సహాయం చేస్తూ అండగా నిలిచిన ఏకైక నేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.కూటమిపాలనలో విద్వేషాలు,కక్ష సాధింపులు తప్ప,మహనీయుల స్ఫూర్తితో పని చేయాలన్న ఆలోచన లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరం అమరజీవి జయంతి సందర్భంగా ఆయన చూపిన బాటలో నడుస్తూ,ఆయన ఆశయ సాధన కోసం పునరంకితమవుతామని ప్రతిజ్ఞ చేస్తూ శ్రద్ధాంజలి ఘటించామన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: డిఇఓ సలీం భాష



**అమలాపురం .మార్చి16.( నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని డీఈవో సలీం భాష ఆదివారం పేర్కొన్నారు జిల్లాలో 19.217 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని 110 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓపెన్ స్కూల్ కి సంబంధించిన 1.160 మంది విద్యార్థుల కోసం 19 సెంటర్లు ఏర్పాటు చేశామని జిల్లాలో ఐదు మొబైల్ స్క్వాడ్లు తనిఖీ చేస్తాయని అన్నారు.

## వెదుళ్ళపల్లి గ్రామంలో మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు, డ్రగ్ అధికారులు. అనేక మత్తు పదార్థాలను టాబ్లెట్స్ రూపంలో తయారుచేసి విద్యార్థులకు, కార్మికులకు విక్రయాలు చేస్తున్న మహిళను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న టాబ్లెట్స్ స్వాధీనం చేసుకున్న అధికారులు. పక్క సమాచారంతో రాత్రి 12 గంటల సమయంలో దాడి చేసి డ్రగ్సును స్వాధీన పరుచుకున్నారు ...

